క్లుప్తంగా

కరాటేతో ఆత్మస్థైర్యం పెంపు


అభినందిస్తున్న కొండ దేవయ్య

వేములవాడ: కరాటేతో ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతాయని జిల్లా కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య అన్నారు. మహాలింగేశ్వర్ గార్డెన్‌లో ఓకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఎగ్జామినేర్, కరాటే సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందిన 150 మంది విద్యార్థులకు బెల్టులు, గ్రేడింగ్ టెస్టులను నిర్వహించారు. విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బెల్టులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో లహరి శేఖర్, గంగాధర్, కరాటే మాస్టర్లు దండుగల తిరుపతి, అర్జున్‌సింగ్, పేరెంట్స్ పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి


మాట్లాడుతున్న శ్రీహరి

గంభీరావుపేట : ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో డీటీఎఫ్ మండలశాఖ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీహరి మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమావేశంలో నాయకులు శీలకుమార్, ద్యైత శ్రీనివాస్, బద్రొద్దీన్, దేవేంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, దోసల శ్రీనివాస్, పర్శరాములు, దోసల మధు, రాజు, లక్ష్మణాచారి, శ్రీకాంత్‌రెడ్డి, అంజయ్య, నారాయణ, సతీశ్, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

'మల్లన్న వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి'


మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

సిరిసిల్లకల్చరల్: మీడియా ముసుగులో రూ.కోట్లాది రూపాయలు వెనకేస్తూ సమాజంలో తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్ చిచ్చుపెడుతున్నాడని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి ఆరోపించారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల ప్రజలంతా ఏళ్ల తరబడి ఐకమత్యంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా బేషరతుగా రెడ్డి సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరసన చేపడతామన్నారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, నారెడ్ల రాఘవరెడ్డి, నాలకొండ రాఘవరెడ్డి, ఎడమల హన్మంత్‌రెడ్డి, కంది భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎసిరెడ్డి రాంరెడ్డి,, సింగిల్ విండో మాజీ చేర్మెన్ ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ రథం వితరణ

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కుల సంఘానికి రూ.2లక్షల 50వేల విలువైన వైకుంఠ రథాన్ని వితరణగా అందించారు. కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, మల్లు గారి రవీందర్ రెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, మాధవ రెడ్డి, సభ్యులు మనోహర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


జహంగీర్‌ను సన్మానిస్తున్న నాయకులు

ముస్తాబాద్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మానవహక్కుల కమిషన్ రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడిగా నియామకమైన మహ్మద్ జహంగీర్‌ను ఆదివారం మండలకేంద్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, మెంగని మనోహర్, శీలంస్వామి, యెల్ల రాం రెడ్డి పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

ఇల్లంతకుంట: మండలంలోని ముస్కానిపేట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ కార్యవర్గాన్ని గ్రామస్తులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా బద్దం హనుమంత రెడ్డి, వైస్‌చైర్మన్‌గా సావనపెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శిగా సామ నర్సింహారెడ్డి, కోశాధికారిగా కొమ్ముల నరసింహారెడ్డి, ఎన్నుకున్నారు.

పంటపొలాల్లో ప్రమాదకరంగా..

• శిథిలావస్థలో, ఒరిగిన విద్యుత్ స్తంభాలు • పట్టించుకోని సెస్ అధికారులు • భయాందోళనలో రైతులు


ఈ చిత్రంలో వంగిపోయి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం మండలంలోని నారాయణపూర్ వ్యవసాయ పంటపొలం లోనిది. దీంతో రైతులు భయంభయంగా పొలం పనులు చేసుకోవాల్సిన పరిస్థితి. పొలాల్లో కూలేందు సిద్ధంగా ఉన్న స్తంభాలను తొలగించాలని రైతులు విన్నవిస్తున్నా సెస్ అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం ఈ స్తంభాల ద్వారానే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. పొలంలో పనిచేస్తున్న రైతులకు విద్యుత్ షాక్ తగలకుండా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.


పొలాల మధ్య ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

ఎల్లారెడ్డిపేట : మండంలోని నారాయణపూర్, దుమాల, రాగట్లపల్లి, అక్కపల్లి, బండలింగంపల్లి, సింగారం గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. శిథిలావస్థలో, వంగిపోయిన, లూజ్‌వైర్ల ద్వారా నిత్యం విద్యుత్ సరఫరా జరుగుతోంది. దీంతో రైతులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు.

నిత్యం భయంభయంగా..

వ్యవసాయ పంటపొలాల్లో వంగి శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల ద్వారా కరెంట్ సరఫరా చేస్తున్నారు. పంటపొలాల మధ్యలోనే స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. నిత్యం రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పలుసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదు. కొన్ని గ్రామాల్లో కరెంట్ వైర్లు ఇళ్లను తాకుతున్నాయి. గతంలో ప్రమాదాలు జరిగి పలువురు మృతిచెందారు. అధికారులు మాత్రం మరమ్మతులు చేపట్టడం లేదు. ఇప్పటికైనా సెస్ ఎండీ, పాలకవర్గం స్పందించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రైతులు, వినియోగదారులు కోరుతున్నారు.

ప్రాణాలు పోతున్నయ్..



గ్రామాల్లో లూజ్‌వైర్లు, వంగి శిథిలావస్థలో ఉన్న విద్యుత్ తీగలతో ప్రాణాలు పోతున్నాయి. వ్యవసాయ పనులు చేసే రైతులు, పాడిగేదెలు, ప్రమాదాలకు గురై మృతిచెందాయి. చాలాగ్రామాల్లో లూజ్‌వైర్లు ఇళ్లను తాకుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

–మోతే మధుసూదన్ రెడ్డి, రైతు, నారాయణపూర్

సమస్య పరిష్కరిస్తాం



మండలం పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరిస్తాం. పంటపొలాల్లో వంగిన, శిథిలావస్థలో ఉన్న స్తంభాలను పరిశీలించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తాం. గతంలో కొన్ని గ్రామాలకు కొత్త స్తంభాలను ఇచ్చాం. రైతులు, వినియోగదారుల సహకారంతో సంస్థను అభివృద్ధి చేస్తాం.

– పృథ్వీధర్ గౌడ్, సెస్ ఏఈ, ఎల్లారెడ్డిపేట

పంటలకు సాగునీరందించాలి


మాట్లాడుతున్న శ్రీధర్ రావు

తంగళ్లపల్లి: వ్యవసాయానికి సాగునీరు అందక పంటపొలాలు ఎండిపోతున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమేని శ్రీధర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని అంకుషాపూర్‌లో రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ సాగునీరు అందక గ్రామంలో సుమారు వందమంది రైతుల పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు చొరవచూపి వ్యవసాయానికి సాగునీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎడమల ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బక్కశెట్టి రాజేందర్, బాలమల్లేశం, అరుణ్‌కుమార్, రైతులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక


సన్మానిస్తున్న నాగుల సత్యనారాయణ

సిరిసిల్ల కల్చరల్: పట్టణంలోని సంజీవయ్యనగర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా కూకట్ల కిషన్‌బాబు, పెరుమాండ్ల ప్రసాద్ ఉపాధ్యక్షుడిగా రెడ్డిమల్ల అనిల్, కోశాధికారిగా కోడి కృష్ణ, సహాయ కార్యదర్శిగా బిట్ల రాజశేఖర్, ప్రచార కార్యదర్శిగా పెరుమాండ్ల జయంత్, లీగల్ అడ్వైజర్‌గా రెడ్డిమల్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ హాజరయ్యారు.

మల్కపేట రిజర్వాయర్ నుంచి నీరందిస్తాం


మాట్లాడుతున్న దొమ్మాటి నర్సయ్య

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్, రాజన్నపేట, దేవునిగుట్టతండా, రాచర్లగొల్లపల్లి, తిమ్మాపూర్, బాకూర్‌పల్లి గ్రామాల్లోని ఎండుతున్న పంటలను కాపాడేందుకు మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య పేర్కొన్నారు. మండలకేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే 9వ ప్యాకేజీ కాల్వ పరిధిలోని ఆయకట్టు కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి రెండుసార్లు నీటిని విడుదల చేయించారన్నారు. మల్కపేట రిజర్వాయర్‌లో డెడ్ స్టోరేజీకి చేరడంతో 9వ ప్యాకేజీ కాల్వకు నీరు విడుదల చేయలేదన్నారు. మధ్యమానేరు నుంచి 0.5 టీఎంసీ నీటిని మల్కపేటకు తరలించి, అక్కడి నుంచి 9వ ప్యాకేజీ కాల్వ ద్వారా పంట పొలాలకు సోమవారం నుంచి నీరు విడుదల చేస్తారని తెలిపారు. ఇప్పటికే అధికారులు పనులు ప్రారంభించారని చెప్పారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాడి రామ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, డైరెక్టర్ శ్రీనివాస్‌యాదవ్, నాయకులు రాజ్‌కుమార్, హైమద్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లిలో గంగాభవాని ఆలయ నిర్మాణానికి ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని భూ మిపూజ చేశారు. ఈ సందర్భంగా టోని మాట్లాడు తూ గంగాభవాని ఆలయాన్ని సుందరంగా నిర్మించాలన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షలు మంజూరుచేయిస్తాని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్ దేవదాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, మాజీ సర్పంచులు శివజ్యోతి, పోచయ్య, జిల్లా ఫిషరీస్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కొత్త ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు రాంలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఫ్యూచర్ ఇన్నోవేషన్ ఫేర్‌కు ఎంపిక



ఎంపికైన విద్యార్థినులు

గంభీరావుపేట: రూరల్ డెవలప్‌మెంట్ సెంటర్, ప్రయాస్ ఆధ్వర్యంలో ఐఐటీ హైదరాబాద్ ఆన్‌లైన్‌లో నిర్వహించిన సృష్టి వైజ్ఞానిక ప్రదర్శనలో మండలంలోని దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి మే నెలలో జరిగే ఫ్యూచర్ ఇన్నోవేషన్ ఫేర్‌కు ఎంపికయ్యారు. విద్యార్థులు సుప్రియ, శ్రీచైత్ర, మధుప్రియలు గైడ్ టీచర్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో తయారు చేసిన స్మార్ట్ వాష్ బేసిన్ అనే ఆవిష్కరణ, విశాల్, హర్షవర్ధన్, తరుణ్, మధులు తయారు చేసిన జంతు మృతదేహాలను వెలికితీసే ట్రాలీ ఆవిష్కరణలు ఇన్నోవేషన్ ఫేర్‌కు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులను డీఈవో జనార్దన్‌రావు, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పల్లె స్నేహ, ఉపాధ్యాయులు అభినందించారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	01	672
పార్వతీపురం సాధారణ	02	336

- వేములవాడ

నూతన కార్యవర్గం



బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ అన్నపూర్ణ ట్రాక్టర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు ఆదివారం తెలిపారు. అధ్యక్షుడిగా రేండ్ల గంగరాజు, ఉపాధ్యక్షుడిగా చేపూరి లచ్చయ్య, గోగూరి తిరుపతిరెడ్డి, విలాసాగర్ వెంకటేశ్, కోశాధికారిగా చేపూరి మహేశ్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర రాజు, సంయుక్త కార్యదర్శిగా గోదల మనోహర్‌లు ఎన్నికైనట్లు వారు తెలిపారు.

గ్రామ దేవతలకు పూజలు

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముసలయ్య–ముసలమ్మ పండుగ నిర్వహించారు. పాడిపంటలు, బాగా పండాలని కోరుతూ గ్రామదేవతలకు పూజలు చేశారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు మోతె మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కోశాధికారి పర్శరామ్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ముస్తాబాద్: మండలకేంద్రంలో అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా ఉంది. ఐదేళ్ల క్రితం పనులు ప్రారంభించినా ఇప్పటికీ పూర్తికాలేదు. నిధులు సరిపోలేదంటూ కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. దీంతో చిన్నారులు ప్రభుత్వ పాఠశాల గదిలో అరకొర వసతుల మధ్య కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని పూర్తి చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : ఉమారాణి
ఐసీడీఎస్ సీడీపీవోసెల్‌నెంబర్: 9494868422

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఉనికి కోసమే బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు


కెనాల్, పంటపొలాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: రైతులను తప్పుదోవ పట్టిస్తూ పొలాలు ఎండిపోతున్నాయని, ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు బురదజల్లేలా యత్నిస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో మానేరు ప్రాజెక్టు కెనాల్, పంటపొలాలను బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మానేరు కెనాల్ కింద ఆయకట్టుకు మించి మూడింతల విస్తీర్ణంలో వరిపంట సాగు చేస్తున్నారన్నారు. ఓవైపు కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఎస్సారెస్పీ నీటిని ముస్తాబాద్ చెరువుకు, మానేరు ప్రాజెక్టుకు మళ్లించి యాసంగి పంటలను కాపాడుతుంటే, ఓర్వలేక ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు రైతులు బుద్ధి చెప్పాలన్నారు. సింగిల్‌విండో చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, వేముల సత్యం, రంజానీ నరేశ్, శీల ప్రశాంత్, వుచ్చిడి బాల్‌రెడ్డి, రమణారెడ్డి, మహేందర్, శ్రీకాంత్, రాజిరెడ్డి, నర్సింలు, అంజనేయులు, రాంరెడ్డి, రమేశ్ తదితరులున్నారు.



నత్త నడకన 'మోడల్‌హౌస్' పనులు

వేములవాడరూరల్: ప్రభుత్వం పేదలకు అందించే ఇందిరమ్మ ఇల్లు రూ.5 లక్షలతో నిర్మించేందుకు మొదటగా మోడల్ హౌస్ పనులను ప్రారంభించారు. ఇప్పటికీ 40 రోజులు గడిచినా బేస్‌మెంట్ వరకే పనులు జరిగి నిలిపివేశారు. 15 రోజుల్లో పనులు పూర్తి చేయాలని ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించినా అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో జనవరి 18న మోడల్ హౌస్ పనులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఆరోజే సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులకు పదిహేను రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అయినా ఇప్పటివరకు పనులు జరగడం లేదు. మోడల్ హౌస్ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని పలువురు వాపోతున్నారు.

నీరు వదిలి పంటలు కాపాడాలి


కెనాల్ వద్ద రైతులు

ముస్తాబాద్: మానేరు ప్రాజెక్టు కెనాల్‌కు నీటిని వదిలి తమ పంటలను కాపాడాలని తెర్లుమద్ది రైతులు ఆదివారం విజ్ఞప్తి చేశారు. వారానికి రెండు రోజులు చివరి ఆయకట్టు అయిన తెర్లుమద్దికి నీరు ఇస్తామన్న అధికారులు, కొద్దిపాటి నీటిని మాత్రమే వదులుతున్నారన్నారు. దీంతో ఎన్నో ఆశలతో వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఎక్కువ నీటిని విడుదల చేసి, తెర్లుమద్ది వరకు నీరు అందేలా చూడాలని రైతులు శంకర్, చంద్రయ్య, దేవయ్య, బాబు, చంద్రమౌళి, అనిల్ తదితరులు కోరారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి


మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

కోనరావుపేట: భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకే దాడులకు పాల్పడుతున్నారని, నిందితులను కఠినంగా శిక్షించాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో మాట్లాడారు... ఉత్తర ప్రదేశ్‌లోని మాథూరు జిల్లాలో పర్యటిస్తున్న భీమ్ ఆర్మీ చీఫ్, నాగీన ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్‌పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేయడాన్ని ఖండించారు. ఆజాద్‌ను ఎదుర్కొనలేక కొందరు గుండాలు అతనిపై దాడికి దిగుతున్నారన్నారు. కొన్నేళ్లుగా దళిత, గిరిజనుల, మైనార్టీ పక్షాన ఉద్యమిస్తున్నారని, ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూడలేకనే అక్కడి యోగి ప్రభుత్వం భౌతిక దాడులు చేయిస్తుందన్నారు. వంశీ, సాయి, కుమార్, శ్రీకాంత్, అర్జున్, వెంకటేశ్, పాల్గొన్నారు.

'ఇందిరమ్మ మోడల్ హౌస్'

బోయినపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నిర్మిస్తున్నారు. రూ.5లక్షల అంచనాలతో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.